RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి152 పేజీలు 04 సోమవారం17నవంబర్2025

## బిహార్ సీఎంగా నితీష్ కుమార్!

## ఇద్దరు డిప్యూటీ సీఎంలు!



మన సాక్షి గొంతుక డెస్క్ మరోసారి బీహార్ ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ కొనసాగుతారని ఎన్డీయే వర్గాలు పేర్కొన్నాయి. నవంబర్ 19 లేదా 20 తేదీలలో నూతన సర్కారు కొలువుదీరే అవకాశాలు ఉన్నట్లు తెలిపాయి. మంత్రివర్గ ప్రమాణస్వీకారానికి పట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, బీజేపీ రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశాలున్నాయి. సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కోసం ఇప్పటికే ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## వరల్డ్ బ్యాంక్

## డబ్బుతో గెలిచారు..

మన సాక్షి గొంతుక డెస్క్ పరాజయంపై తొలిసారిగా స్పందించిన పీకే పార్టీ, ఎన్డీయేపై సంచలన ఆరోపణలు చేసింది. సీఎం నితీష్ కుమార్ ప్రభుత్వం 2025 అసెంబ్లీ ఎన్నికల కోసం రూ.14,000 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధిని మళ్లించిందని జన్ సురాజ్ పార్టీ ఆరోపించింది.నితీష్ కుమార్ ప్రభుత్వం ప్రజల డబ్బు ద్వారా ప్రజల ఓట్లను “కొనుగోలు” చేయడానికి రూ.40,000 కోట్లు ఖర్చు చేసిందని ఆయన ఆరోపించారు. ప్రపంచ బ్యాంకు నుంచి పొందిన రుణంలో రూ. 14,000 కోట్లను ఉచితాల కోసం వాడారని అన్నారు




## అయ్యప్ప భక్తులూజాగ్రత్త..

మన సాక్షి గొంతుక డెస్క్ కేరళ ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్రంలో ఇటీవల నమోదైన మెదడు వాపు కేసుల దృష్ట్యా.. తాజా మార్గాదర్శకాలు, సూచనలు పాటించాలని కోరింది. నదీ స్నానం చేసేటప్పుడు ముక్కులోకి నీళ్లు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని ప్రత్యేకంగా సూచించింది. వైద్య చికిత్స పొందుతున్న యాత్రికులు ఆరోగ్య రికార్డులు, మందులను తమ వెంట తెచ్చుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.యాత్రికులు నెమ్మదిగా, ప్రశాంత మనస్సుతో కొండ ఎక్కాలని, మార్గమధ్యలో తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అలసట, ఛాతీ నొప్పి, శ్వాస ఆడకపోవడం లేదా నీరసంగా ఉండటం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని అన్నారు.




## రాజకీయాల్లోకి వంగవీటి వారసురాలు..



మన సాక్షి గొంతుక డెస్క్ దివంగత నేత, కాపు సామాజిక వర్గ ఆరాధ్య దైవం వంగవీటి మోహన రంగా కుమార్తె వంగవీటి ఆశా కిరణ్రాజకీయ ప్రవేశం చేశారు.తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా ప్రకటించారు.ఇకపై నా జీవితాన్ని పూర్తిగా ప్రజలకే అంకితం చేస్తానన్నారు ఆశా కిరణ్. రాధారంగా మిత్రా మండలి ఆహ్వానం మేరకు తాను ప్రజల్లోకి వస్తున్నట్లు స్పష్టం చేశారు

## చంద్రబాబుతో

## రేవంత్ రెడ్డి ముచ్చట్లు..

మన సాక్షి గొంతుక డెస్క్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన ఈ పురస్కారాల ప్రదాన కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి ,చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారిద్దరూ పక్కపక్కనే కూర్చొని సరదాగా మాట్లాడుతున్నారు. మాట్లాకున్నంత సేపు నవ్వుతూనే కనిపించారు. దీనికి సంబంధించినసోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## చలి పంజా.. తెలంగాణ గజగజ

మన సాక్షి గొంతుక డెస్క్ ఆదివారం తొమ్మిది జిల్లాలో 10 డిగ్రీల కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీంతో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీచేసిందిఅత్యల్పంగా కుమురం భీం ఆసిఫాబాద్‌లో 7.4 డిగ్రీలు కాగా, వరుసగా సంగారెడ్డిలో 8.1, ఆదిలాబాద్‌లో 8.4, రాజన్న సిరిసిల్లలో 8.6, వికారాబాద్‌లో 9.1, కామారెడ్డిలో 9.4, సిద్దిపేటలో 9.6, జగిత్యాలలో 9.7, నిజామాబాద్‌లో 9.9, మెదక్, రంగారెడ్డిలో 10, నిర్మల్‌లో 10.1, కరీంగనర్‌లో 10.6, పెద్దపల్లిల్లో 10.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. హైదరాబాద్‌లో 12.7 డిగ్రీలు నమోదయినట్లు టీజీపీడీఎస్ వెల్లడించింది.



# ముందు బిసి రిజర్వేషన్ పై స్పష్టత ఇవ్వండి...

## బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 16 హైదరాబాద్ ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచిన ఉత్సాహం వల్ల స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ ఉబలాటపడుతోందని, కానీ స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తేల్చకుండా ఎన్నికలకు వెళ్తే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు.ఆదివారం నాడు ఆయన నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో బీసీ భవన్ లో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బంటు వెంకటేశ్వర్లు సామాజిక కార్యకర్త జాడి రాజు తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.బీసీ రిజర్వేషన్ల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాలను తీసుకొని ప్రధాన మంత్రి వద్దకు వెళ్లాలని, కేంద్రం పై ఉచితచేందుకు దేశవ్యాప్తంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాలని స్వయంగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగి బిసి ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని కేంద్ర ప్రభుత్వపై తీవ్రమైన ఒత్తిడి తెస్తేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఇప్పుడు కూడా బీసీలకు అన్యాయం జరిగితే బీసీల భవిష్యత్తు మరో పదేళ్ల పాటు అగమ్య గోచరితగా మారుతుందని ఇంతకాలం చేసిన ఉద్యమాలకు అర్థం లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా నిర్మించడం ద్వారా బిజెపిని నిలువరించవచ్చని తెలంగాణలో బీసీల చైతన్య%శీ% వల్లనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి పార్టీకి డిపాజిట్ గల్లంతయిందని ఇదే ఉద్యమాన్ని,చైతన్యాన్ని దేశవ్యాప్తంగా రగిలించగలిగితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ పార్టీకి ఏ గతి పట్టిందో దేశవ్యాప్తంగా అదే గతి పడుతుందని ఆ పరిస్థితిని కల్పించాల్సిన బాధ్యత అన్ని బీసీ సంఘాల నాయకుల పైన జాతీయ పార్టీల మీద ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

# నిందితులను ప్రజల ముందు కాల్చి చంపాలి..!

### షాద్‌నగర్ ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల జగన్ ఆగ్రహం



షాద్‌నగర్, నవంబర్ 16 (మన సాక్షి గొంతుక రంగారెడ్డి జిల్లా ఎల్లంపల్లి గ్రామంలో జరిగిన కిరాతక కుల హత్య కేసు సమాజాన్ని కుదిపేస్తోంది. నిర్దోష దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ (28)ను కుల దురహంకారంతో అపహరించి, చేతులు-కాళ్లు గుత్తలు కట్టి, నవాబ్‌పేట అడవుల్లో పెట్రోల్ పోసి సజీవంగా కాల్చి చంపిన నిందితులను బహిరంగ ప్రదేశంలో ప్రజల ఎదుట కాల్చి చంపాలని షాద్‌నగర్ ఎస్సీ సెల్ నాయకుడు ఎర్రోళ్ల జగన్ డిమాండ్ చేశారు."ఇది సాధారణ హత్య కాదు.. కుల నరమేధం! చంద్రశేఖర్ ప్రేమ వివాహం కారణంగా అమ్మాయి తండ్రి నేతృత్వంలోని గ్యాంగ్ రాత్రి 11 గంటలకు రాజశేఖర్‌ను ఇంటి ముందు నుంచి లాక్కెళ్లి, శివారు ప్రాంతంలో కట్టేసి, అడవుల్లో ఈ దారుణానికి పాల్పడింది. ప్రత్యక్ష సంబంధం లేని నిర్దోషిని ఎంచుకుని చంపడం కుల రాక్షసత్వం!" అని జగన్ మండిపడ్డారు.బహిరంగ శిక్ష ఇవ్వకపోతే సమాజంలో న్యాయ భయం ఎలా పుట్టుతుందని ప్రశ్నిస్తూ, వెంటనే పీడీ యాక్ట్ అమలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ, బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. "కుల హంకారం అణగదొక్కే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని హెచ్చరించారు.ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపగా, దళిత సంఘాలు ఆందోళనలు ముమ్మరం చేశాయి. నిందితుల తక్షణ అరెస్ట్‌కు డిమాండ్ బలపడుతోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాలు ఒత్తిడి తెస్తున్నాయి.

# శంషాబాద్ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం

### నవంబర్ 16 నుండి డిసెంబర్ 26 వరకు నిర్విరామంగా అన్నదానం

### రాష్ట్ర నాయకులు గణేష్ గుప్తా ప్రారంభోత్సవం నిర్వహించారు

### భక్తులు, దాతల సహకారం కోరిన సేవా సమితి





శంషాబాద్ (మన సాక్షి ): శంషాబాద్‌లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం నిర్వహించే పవిత్ర అన్నదాన మహోత్సవానికి ఈసారి ఘనంగా శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని ప్రముఖ నాయకులు, అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గణేష్ గుప్తా ఈ కార్యక్రమాన్ని ఉద్ఘాటించి, భక్తుల సేవలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. నవంబర్ 16వ తేదీ నుండి డిసెంబర్ 26వ తేదీ వరకు నిరంతరాయంగా జరిగే ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా వేలాది మంది అయ్యప్ప భక్తులకు ప్రసాదం అందనుంది.ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి దర్శనం అనంతరం అన్నప్రసాద వితరణతో కార్యక్రమం ఆరంభమైంది. సేవా సమితి సభ్యులు, దాతలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సందర్భంగా హాజరై, కార్యక్రమ విజయవంతానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా శబరిమల యాత్రికులు, స్థానిక భక్తులు మాత్రమే కాకుండా, పేదలు, అవసరమైన వారికి కూడా అన్నదానం అందేలా ఏర్పాట్లు చేశామని సమితి నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా గణేష్ గుప్త మాట్లాడుతూ"అయ్యప్ప స్వామి భక్తుల సేవలో భాగంగా ప్రతి ఏడాది నిర్వహించే అన్నదాన కార్యక్రమం భక్తుల ఆశీస్సులతో విస్తృతంగా జరుగుతోంది. ఈసారి నవంబర్ 16 నుండి డిసెంబర్ 26 వరకు 41 రోజుల పాటు నిర్విరామంగా అన్నప్రసాదం అందించనున్నాం. శబరిమల యాత్ర సీజన్‌లో లక్షలాది మంది భక్తులు ఇక్కడి నుండి ప్రయాణమవుతారు. వారికి శక్తినిచ్చే అన్నదానం మా బాధ్యత. దాతలు ముందుకు వస్తే మరింత మంది భక్తులకు సేవ చేయగలుగుతాం. అన్నదానం మహాదానయదీనిలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం. ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం అందించి, స్వామి కృపకు పాత్రులు కావాలి. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో సేవా భావం మరింత విస్తరిస్తుందని ఆశిస్తున్నాం. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ మహోత్సవం విజయవంతం కావాలని ప్రార్థిస్తున్నాం. స్వామీ శరణం అయ్యప్ప!" అని గణేష్ గుప్తా దీపావళి ఉత్సాహంతో పిలుపునిచ్చారు.



# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న సమర్పణ

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:పట్టణానికి చెందిన గౌరవ లెక్చరర్ బా శెట్టి నాగరాజు మానవత దృక్పథంతో జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఏరియా ఆసుపత్రి నందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు ఒక పూట ఆకలి తీర్చి మనవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా జనగామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ఉపాధ్యక్షుడు రవి,ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లా ఆస్పత్రి నందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మానవత్వంతో మహా అన్న సమర్పణ కార్యక్రమం నిర్వహించిన బా శెట్టి నాగరాజ్ సర్ కి జనగామ ఫౌండేషన్ టీం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజలు పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా నిరుపేద కుటుంబాలకు ఒక పూట ఆకలిని తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రతి ఒక్కరూ మీ గ్రామస్థాయి మండల స్థాయి నియోజకవర్గస్థాయిలో భారత్ దేశంలో ఆకలి చావులేకుండా నియంత్రణ లక్ష్యంగా నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని మానవత్వంతో దాతలు ముందుకు రావాలని ప్రజలు యువత సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని వేడుకున్నారు.ఈ సేవా కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు సల్ల మహేష్,మద్దెల కార్తీక్,లల్లీ,బింగి నరసింహులు,పండుగ నరేష్ ,నర్సింగ్,ఉల్లెంగుల మణి,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమిస్తే దళితులను కాల్చేస్తారా?

' "ఘాతుకులకు ప్రజల ఎదుట ఉరి శిక్ష.. అదే నిజమైన న్యాయం!"

### బీజేపీ యువనేత పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ డిమాండ్



షాద్‌నగర్, నవంబర్ 16 (మన సాక్షి గొంతుక దూసుకుపోతున్నా.. మానవ మనసులు ఇంకా పశుత్వం దాటలేదా? అని ప్రశ్నిస్తూ, బీజేపీ యువ నాయకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ఎల్లంపల్లి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ (28) సజీవ దహన హత్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రేమించడం నేరమా? దళితుడైతే ప్రాణం విలువ లేదా? చంద్రశేఖర్ ప్రేమ వివాహం కారణంగా గ్యాంగ్ రాత్రి 10 గంటలకు రాజశేఖర్‌ను ఇంటి ముందు నుంచి లాక్కెళ్లి, చేతికాళ్లు కట్టి, నవాబ్‌పేట అడవుల్లో సజీవంగా కాల్చి చంపింది. ఇది మనిషి పని కాదు.రాక్షసత్వం!" అని ప్రశాంత్ మండిపడ్డారు.ఇది ప్రేమ కేసు కాదు.. నికృష్టమైన కుల నరమేధం అని ఆరోపించారు. "శిక్ష కూడా హత్య దారుణత్వానికి అనుగుణంగా ఉండాలి. ప్రజల ఎదుట బహిరంగ ఉరి శిక్ష అమలు చేయాలి. అదే బాధిత కుటుంబానికి, దళిత సమాజానికి న్యాయం" అని డిమాండ్ చేశారు.తక్షణ ఆర్థిక సహాయం, ఫాస్ట్ ట్రాక్ కోర్టు విచారణ తప్పనిసరి అని పేర్కొన్నారు. "కుల దురభిమానం సమాజాన్ని నాశనం చేస్తోంది. మనసులు మారకపోతే సమాజం మారదు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆపము!" అని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ కేసు చర్చనీయాంశమైంది. దళిత సంఘాలు ఆందోళనలు తీవ్రతరం చేస్తున్నాయి. నిందితుల అరెస్ట్‌కు డిమాండ్ పెరుగుతోంది. గ్రామంలో ఉద్రిక్తత కొనసాగుతోంది. పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించాలని సామాజిక వర్గాలు కోరుతున్నాయి.

# కుల రోగం రూపంలో రాక్షస హత్య..!

### బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆవేదన



షాద్‌నగర్, నవంబర్ 16 (మన సాక్షి గొంతుక ఆధునిక యుగంలోనూ కులం అనే రోగం మనుషులను రాక్షసులుగా మారుస్తోందా? అని ప్రశ్నిస్తూ, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ ఎల్లంపల్లి దళిత యువకుడు ఎర్ర రాజశేఖర్ (28) హత్యను తీవ్రంగా ఖండించారు."చంద్రశేఖర్ ప్రేమ వివాహం కారణంగా గ్యాంగ్ రాత్రి 11 గంటలకు రాజశేఖర్‌ను కిడ్నాప్ చేసి, నవాబ్‌పేట అడవుల్లో పెట్రోల్ పోసి సజీవంగా కాల్చి చంపింది. ఇది కుల నరమేధం మాత్రమే కాదు.. మానవత్వానికి అవమానం!" అని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.హత్యకు ముందు కుటుంబం 100 నంబర్‌కు ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించకపోవడం దారుణమని ఆరోపించారు. "దళితులకు పోలీసు రక్షణ లేదా? నిర్లక్ష్యం వల్లే ఈ దురంతం. నిందితులను తక్షణం అరెస్టు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి, బహిరంగంగా ఉరితీయాలి!" అని డిమాండ్ చేశారు.ఈ హత్య సమాజంలో కుల వివక్ష ఉనికిని నిరూపిస్తోందని, అన్ని రాజకీయ పార్టీలు, హిందూ సంఘాలు, దళిత-బీసీ-ఎస్టీ సంఘాలు పార్టీలకతీతంగా ఎల్లంపల్లికి తరలివచ్చి ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. బీఎస్పీ నాయకులు గ్రామానికి బయలుదేరుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఈ ఘటన చర్చనీయాంశమైంది. పోలీస్ నిర్లక్ష్యంపై ఆగ్రహంవ్యక్తమవుతోంది. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచుతున్నాయి.

# బహుజనుల ధైర్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.



జగిత్యాల జిల్లా నవంబర్ 16 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లోప్రతి ఆదివారం ఆవుల సత్యం ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణం కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా బొల్లె రాజన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాయవాది గొల్లపెల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళ్లు అర్పించరు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోని ప్రతి ఆదివారం జరిగె అంబేద్కర్ స్మరణం కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బొల్లె రాజన్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాయవాది అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినివాళిలు అర్పించి కార్య క్రమాన్నీ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పీఠికను సభ్యులు అందరి చేత చదివి వినిపించారు.సమానత్వ స్వప్నాన్ని కలిగి చివరి శ్వాస వరకు అన్యాయాలపై, అసమానతలపై అలుపెరుగని పోరాటం చేశారని గొల్లపెల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, న్యాయవాది బొల్లె రాజన్న ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు ఆవుల సత్యం కి అభినందనలు తెలిపారు.హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కచ్చు కొమురయ్య,చౌటపల్లి తిరుపతి,శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, తాండ్ర కిరణ్,కోమల్ల జలంధర్, ముదిరాజ్ మండలం అధ్యక్షులు, అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు గంగాధర మధుసూదన్,దావుల రాకేష్,సంగెం కళ్యాణ్, సరసాని అనిల్ రెడ్డి,విజయ్ ఎరవేణి కన్ను,సిరికొండ వెంకటేష్, గడ్డం గంగాధర్,రాజలింగు, జంగిలి ఎల్లయ్య,కొండ్రా చంద్రయ్య,నర్సయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ జేయు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం.





జగిత్యాల జిల్లా నవంబర్ 16 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధిగంగాధర మధుసూదన్)జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆదేశాలతో టిఎస్జేయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు డా. పేట భాస్కర్, ప్రధాన కార్యదర్శి జోరిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి ఆకుల హనుమాండ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా హనుమాండ్లు మాట్లాడుతూ.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జర్నలిస్టుగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరించి పాత్రికేయుల సమస్యలపై పోరాడడం జరిగిందని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పక్షాన రానున్న కాలంలో జర్నలిస్టులకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసి అనేక రాయితీలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆదరణ లేక జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని వ్యవస్థ పై పూర్తి పరిజ్ఞానం ఉన్న తీన్మార్ మల్లన్న జర్నలిస్టులకు న్యాయం చేయగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దీకొండ మురళి, మల్లారెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మెన శ్రీహరి, జెంజరి గంగాధర్, గట్ల శ్రీనివాస్ వివిధ సంఘాల నాయకులు ఎలిశెట్టి గంగారెడ్డి, నల్ల శ్యాం, ఎస్ రాజయ్య, గజ్జెల రాజు, సుంకర పల్లి అశోక్, బ్లడ్ బ్యాంకు మెడికల్ అధికారి డాక్టర్ గీతిక, టెక్నికల్ స్టాఫ్ సి హెచ్ రాజేందర్, వేణుగోపాల్, నర్సింగ్ అధికారులు ఈ.దివ్య,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

కేశంపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి సోదరుని ఇంటి ప్రవేశం

షాద్‌నగర్. నవంబర్ 16(మన సాక్షి)షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి సోదరుడు సుదర్శన్ రెడ్డి నూతన గృహప్రవేశ శుభకార్యం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.. సుదర్శన్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. కొత్త ఇంటి ప్రవేశం కుటుంబానికి కొత్త ఆనందాలు, సమృద్ధిని తెచ్చిపెట్టాలనిఆకాంక్షించారు.కార్యక్రమంలో కేశంపేట మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, లేమామిడి మాజీ సర్పంచ్ శ్రీశైలం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు గోగు వెంకట్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్జునపట్ల, కమలాయిపల్లి గ్రామాలకు ఇకపై చేర్యాల పోలీస్ సేవలు

గతంలో మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలను చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకి మారుస్తూ నిర్ణయం



మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (16 నవంబర్ 2025):ప్రజలకు మెరుగైన వేగవంతమైన పోలీస్ సేవలను అందించాలనే ఉద్దేశ్యంతో సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం పరిధిలోని అర్జునపట్ల కమలాయిపల్లి గ్రామాలను ఇకపై చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకి మారుస్తున్నట్లు జిల్లా ఉన్నతాధికారులు ప్రకటించారు. ఈ రెండు గ్రామాలు గతంలో భౌగోళికంగా చేర్యాల మండలంలో ఉన్నప్పటికీ, పరిపాలనా సౌలభ్యం కోసం మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండేవి. ఈ సందర్భంగా, గ్రామస్తులకు నూతన పరిధి గురించి తెలియజేయడానికి పోలీస్ అధికారుల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అర్జునపట్ల గ్రామంలో ఒక ప్రత్యేక సమావేశం జరిగింది. పరిపాలనాపరమైన, భౌగోళిక పరమైన సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ రెండు గ్రామాలను ఇప్పుడు చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చారు. ఈ మార్పు వల్ల గ్రామస్తులకు పోలీస్ సేవలు మరింత త్వరగా, అందుబాటులో లభిస్తాయని అధికారులు తెలిపారు. ఏదైనా సమస్య వచ్చినప్పుడు లేదా ఫిర్యాదు చేయాల్సి వచ్చినప్పుడు, వారు ఇకపై దగ్గరలోని చేర్యాల పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో చేర్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీను, చేర్యాల సబ్-ఇన్‌స్పెక్టర్ నవీన్, మద్దూరు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ షేక్ మహబూబ్ పాల్గొన్నారు. చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను మాట్లాడుతూ ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నప్పుడు మద్దూరు పోలీసులు అందించిన సహకారాన్ని గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ నూతన మార్పు పట్ల అర్జునపట్ల, కమలాయిపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఆదివారం అంబేద్కర్ నామ స్మరణం





జగిత్యాల జిల్లా నవంబర్ 16 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు,టిఎస్జేయు జిల్లా అధ్యక్షులు పేట భాస్కర్డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులను అవగాహనా చేసుకొని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు,టిఎస్జేయు జిల్లా అధ్యక్షులు పేట భాస్కర్ అన్నారు.జిల్లా కేంద్రంలో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షులు,టిఎస్జేయు జిల్లా అధ్యక్షులు పేట భాస్కర్ పాల్గొనిడా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో ఘన నివాళ్లు అర్పించి మహానుభావుని సేవలను స్మరించారు. ఈ సందర్భంగా డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూడాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలి అని ప్రతి ఆదివారం అంబేత్కర్ స్మరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ అన్నారు. ఈ కార్యక్రమం లో తక్కల్ల దేవయ్య, గోడిశెల అశోక్ రాజ్, నకుమల్ల లక్ష్మీనారాయణ, కంటే అంజయ్య, రుద్ర మనోహర్, దాసరి లక్ష్మణ్, బొల్లం ప్రభాకర్, దుమల్ల గంగాధర్, సుంకరిపెల్లి అశోక్, జక్కుల నర్సయ్య, ఎలిశెట్టి గంగారెడ్డి, శనిగరపు రాజయ్య, బోనగిరి మల్లారెడ్డి, బొమ్మేన శ్రీహరి, రంగు శ్రీనివాస్ గౌడ్ మరియు %అయి%తదితరులు పాల్గొన్నారుగంగారెడ్డి, శనిగరపు రాజయ్య, బోనగిరి మల్లారెడ్డి, బొమ్మేన శ్రీహరి, రంగు శ్రీనివాస్

# భలే కృష్ణుడి కమనీయ గానాల విందు!

## ఆద్యంతం పసందుగా సాగిన 'భలే కృష్ణుడి' గానామృతం

## సూపర్ స్టార్ కృష్ణకు శ్రీ సరస్వతి కళాపీఠం ఘన నివాళి





షాద్‌నగర్, నవంబర్ 16 (మన సాక్షి):సూపర్ స్టార్ కృష్ణ సినిమాల అద్భుత గీతాలకు అంకితంగా శ్రీ సరస్వతి కళాపీఠం (ఎస్ఎస్‌కేపీ) ఆధ్వర్యంలో జరిగిన 'భలే కృష్ణుడి గానామృతం' కార్యక్రమం ఆద్యంతంసంగీతాభిమానులను మంత్రముగ్ధులను చేసింది.విజయవాడ ఘుణా ఘున సుందరా%ొ% నుంచినమస్తే సుస్వాగతం విశాల గగనంలో చందమామచాంగు భళా బాగుంది కదా తమ జోరు%ొ% వరకు ప్రతి పాటకు ప్రేక్షకులు చప్పట్లతో స్పందించారు.కృష్ణ పాటలకు సరికొత్త ప్రాణం పోసిన గాయకులుఈల గాన కోకిల రోజా మధిర, జర్నలిస్టు-గాయకుడు లిఎం.డి. ఖాజా పాషా (కేపీ)లితో పాటు రత్న కుమారి, రమణి, మాధవి, శ్రీరాణి, జనశ్రీ రెడ్డి, రామానంద, ప్రసాద్, కృష్ణ విహారి, మోహన్, ప్రణయ్, చిరంజీవి, క్రాంతి, ప్రేమ్ రాజ్ మొదలైన కళాకారులు పలువురు కృష్ణ పాటలను ఆలపించి అభిమానులను అలరించారుకృష్ణ సేవలను కొనియాడిన ప్రముఖులుకార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎండి ఖాదర్ గోరి (కృష్ణ మహేష్ ప్రజాసేన జాతీయ అధ్యక్షులు),మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు,సినీ నిర్మాత సిరాజ్,పద్మాలయ స్టూడియో పిఆర్ఓ శర్మ,విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు భావనారాయణ,పరుచూరి విజయలక్ష్మి, ప్రసూనతో పాటు హైదరాబాద్‌సికింద్రాబాద్ నుంచి వచ్చిన కృష్ణ అభిమానులు పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో రెండు నిమిషాల మౌనం పాటించి, చిత్రపటానికి పూలమాలలు వేసి సూపర్ స్టార్ కృష్ణకు ఘన నివాళు లర్పించారు.రోజా మధిరకు 'డొక్కా సీతమ్మ' సినిమాలో అవకాశంఈ కార్యక్రమం సందర్భంగా సినిమా నిర్మాతలు సిరాజ్, ఎండి ఖాదర్ గోరిరోజా మధిరను తమ రాబోయే 'డొక్కా సీతమ్మ' సినిమాలో'రోజా మదిర' అనే ప్రత్యేక గీతం కోసం ఎంపిక చేస్తున్నట్టు ప్రకటించారు.అలాగే జర్నలిస్టు కేపీకి కూడా రాబోయే చిత్రాల్లో నటించే అవకాశం కల్పిస్తామని తెలిపారు.అభిమానుల్ని అలరించిన పాటల పరంపరఎస్ఎస్‌కేపీ బృందం పాడిన పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి.భక్తతుకారం ఘుణా ఘున సుందరకిరాయి కోటిగాడు నమస్తే సుస్వాగతంమహాబలుడు విశాల గగనంలో చందమామచుక్కల తోటలో ఎక్కడున్నావోసింహాసనం వాహ్వా నీ యవ్వనంఅన్నదమ్ముల సవాల్ నాకోసమే నీవున్నదిమాయదారి మల్లిగాడు నవ్వుతూ బ్రతకాలి రామరెన్నో పాటలు విన్నవారిని మధుర గాన అలలో తేల్చాయి.గానకారులకు ముఖ్య అతిథులు శాలువాలు కప్పి సన్మానించి అభినందించారు.కృష్ణపై ప్రేమతో కళాకారులు సమర్పించిన ఈ సంగీత నివాళి ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.



## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి విజయ్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 16 హైదరాబాద్ ఆదివారం రోజున పలు వివాహ వేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి కేటీఆర్ రంగారెడ్డి సేన జిల్లా కార్యదర్శి జి విజయ్ కుమార్ షాద్ నగర్ ఏ బి కన్వెన్షనల్. మహేష్ ఫంక్షన్ హాల్. కింగ్ ప్యాలస్. శంషాబాద్ బృందావన్ గార్డెన్ లో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్.జి విజయ్ కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు యువకులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల విజేత నవీన్ యాదవ్‌కు
# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం






**శంషాబాద్ (మన సాక్షి గొంతుక):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో విజయం సాధించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసి ఆశీర్వాదం పొంది శనివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విజయం తర్వాత మొదటిసారి స్వస్థలానికి వచ్చిన నవీన్ యాదవ్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఎయిర్‌పోర్టు ప్రాంగణం ఆహ్లాద వాతావరణంలో మునిగిపోయింది. శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు పి. సంజయ్ యాదవ్ నవీన్ యాదవ్‌ను శాలువాతో సత్కరించారు. పార్టీ శ్రేణులు 'నవీన్ యాదవ్ జిందాబాద్', 'కాంగ్రెస్ జిందాబాద్' నినాదాలతో జోష్ నింపారు.ఈ సందర్భంగా సంజయ్ యాదవ్ మాట్లాడుతూ "నవీన్ యాదవ్ గెలుపు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంచిన అచంచల విశ్వాసానికి నిదర్శనం. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే మా ధ్యేయం. భవిష్యత్తులోనూ ప్రజల ఆశలకు తగ్గట్టు పాలన కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ నజురుద్దీన్, మహమ్మద్ అజార్, అభిషేక్ యాదవ్, మనోహర్ యాదవ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# కులోన్మాద హత్యపై బీఎస్పీ మండిపాటు

### బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం.. చంద్రశేఖర్‌కు గన్‌మెన్ భద్రత

### గ్రామంలో వివక్షత నిర్మూలనకు కలెక్టర్, సీపీ సందర్శన డిమాండ్



**షాద్‌నగర్.నవంబర్ 16(మన సాక్షి గొంతుక)** షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్‌నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామంలో కుల వివక్షత కారణంగా జరిగిన దారుణ హత్య సంఘటన స్థలాన్ని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది దొడ్డి శ్రీనివాస్ ఆయన బృందంతో కలిసి ఆదివారం సందర్శించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఆయన, నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ హత్య ఉద్ధండంగా జరిగిందని మండిపడ్డారు.మృతుడు రాజశేఖర్ తమ్ముడు చంద్రశేఖర్ వేరొక కులానికి చెందిన భవానితో ప్రేమించి పెళ్లి చేసుకోవడంతోనే ఈ దారుణం జరిగినట్టు గ్రామస్తులు తెలిపారు. హత్యకు వారం రోజుల ముందు మృతుడి తండ్రి ఎర్ర మల్లయ్య షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ చట్టం కింద ఫిర్యాదు చేసి రక్షణ కోరినా పోలీసులు నిర్లక్ష్యం వహించారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దర్యాప్తు పేరుతో కుటుంబాన్ని చిత్రహింసలకు గురిచేసి నిందితులకు సహకరించినట్టు ఆరోపించారు. ఈ విషయమై మీడియాతో మాట్లాడిన దొడ్డి శ్రీనివాస్.. ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. కేసును కాంప్రమైజ్ చేయించేందుకు ప్రయత్నించారు. ఉన్నతాధికారులు తక్షణం స్పందించి సంబంధిత పోలీసులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.గ్రామంలో కుల వివక్షత, అంటరానితనం ఇంకా ఉన్నాయని, దళితులకు దేవాలయ ప్రవేశం కూడా అనుమతించడం లేదని గ్రామస్తులు బీఎస్పీ నాయకుల దృష్టికి తెచ్చారు. దీనిపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సైబరాబాద్ సీపీ సంఘటనా స్థలాన్ని సందర్శించి వివక్షత నిర్మూలనకు చర్యలు చేపట్టాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.మృతుడి తమ్ముడు చంద్రశేఖర్, అతని భార్య, కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, రాజ్యాంగబద్ధ హక్కులు భంగం కాకుండా పోలీసు ఉన్నతాధికారులు అవసరమైతే గన్‌మెన్‌ల ద్వారా భద్రత కల్పించాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భన కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు సొంటె శ్రీనివాస్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తుప్పరి కుమార్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు శివగల ఆంజనేయులు, నాయకులు మర్రి శివకుమార్, బైండ్ల మల్లేష్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు మీసాల రమేష్, సంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ స్కూల్‌లో చిన్ననాటి ఆటలతో పిల్లల ఆనందం






**హైదరాబాద్, నవంబర్ 16(మన సాక్షి గొంతుక)**ఆర్ ఎన్ రెడ్డి నగర్‌లోని ప్రముఖ లార్డ్స్ స్కూల్‌లో విద్యార్థులచే చిన్ననాటి ఆటపాటలు ఆడించిన స్కూల్ యజమాన్యం ఆకట్టుకుంది. తాడు అట్ట, నాలుగు రాళ్లతో ఖచ్చాకాయల ఆట, మెత్తని ఇసుకలో తోపుడు పుల్ల ఆట, తాగుడుమూతలు వంటి పురాతనమైన ఆటలను విద్యార్థులకు నేర్పించి, ప్రదర్శించేలా చేసిన యజమాన్యం, ఉపాధ్యాయులు ప్రశంసలు అందుకుంటున్నారు.స్కూల్ ప్రాంగణంలో మధ్యాహ్నం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా టీచర్లు ఆటల నియమాలు, చరిత్ర వివరించి, పిల్లలను బృందాలుగా విభజించి ఆడించారు. తాడు అట్టలో ఇద్దరు విద్యార్థులు తాడు ఎగరేస్తుండగా, మిగతావారు లోపలికి దూకి ఆడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నాలుగు రాళ్లతో ఖచ్చాకాయల ఆటలో పిల్లలు రాళ్లు గాల్లో విసిరి, పట్టుకుని స్కోరు సాధించారు.మెత్తని ఇసుక పరచిన మైదానంలో తోపుడు పుల్ల ఆట ఆడగా, పిల్లలు చెట్టు కొమ్మలతో గీతలు గీసి, పుల్లలు దాచి ఆనందం వ్యక్తం చేశారు. తాగుడుమూతల ఆటలో ప్లాస్టిక్ బాటిల్ మూతలు సేకరించి, దూరంగా విసిరి గురి చూడటం హైలైట్‌గా నిలిచింది. ఈ ఆటలు శారీరక దృఢత్వం,సామూహికత, సాంప్రదాయ పరిరక్షణను నేర్పుతాయని యజమాన్యం తెలిపింది.సందర్భంగా స్కూల్ యజమాన్యానికి, ఉపాధ్యాయులకు విద్యార్థి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. "ఈ రోజు ఆటలు మా పిల్లలకు మొబైల్‌ల నుంచి దూరంగా ఉంచి, సాంప్రదాయాన్ని పరిచయం చేశాయి" అని ఒక తల్లి అన్నారు. యజమాన్యం ఈ కార్యక్రమాన్ని ప్రతి నెలా నిర్వహించాలని నిర్ణయించింది.



# హిందువులంతా ఓటు బ్యాంకుగా మారాల్సిందే... బండి సంజయ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 16 హైదరాబాద్ కూకట్ పల్లి లో కాపు కులస్తుల కార్తీక వనభోజనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కులాలకు అతీతంగా హిందువులంతా ఏకతాటిపై రావాలని హిందువులంతా ఓటు బ్యాంకుగా మారాల్సిందేనని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఫలితాలు తర్వాత ముస్లింలకు కొమ్ము కాసే దుస్థితి వచ్చింది అని ఫలితాల తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని ఆయన అన్నారు. ఇతర మతాల్లో చేరిన వారు తిరిగి వెంటనే హిందూమతం తీసుకోవాలని ఆయన అన్నారు పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ ప్రచారంతో ఇతర మతంలో చేరిన హిందువుల్లో పునరాలోచన కలగాలని ఆ దిశగా ప్రయత్నాలు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కులస్తులతో పాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రముఖ కంపెనీలు సీఎంర్ఫ్ కు నిధులు సమకూర్చండి: కెఎల్ఆర్

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 16:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ తుక్కుగూడలో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.
తుక్కుగూడ కార్యాలయంలో పలువురు రోగుల, బంధువులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) చెక్కులను కిచ్చెన్న అందజేశారు. ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ... ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు ఏ విధంగా ముందుండి సహాయం చేస్తారో... అదే విధంగా ఆరోగ్యరక్షణకు, పేదలకు వరంగా ఉన్న సీఎంర్ఫ్ కు ప్రముఖ కంపెనీలు నిధులు సమకూర్చాలని కోరారు.పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల ఉచిత కార్పొరేట్ వైద్యం, సిఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి), ఎల్ వో సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని కేఎల్ఆర్ అన్నారు.
పేద, మధ్యతరగతి ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు సహా బంధువులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో కె.వి.ఆర్ జనరల్ మరియు ఎమర్జెన్సీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డా.కోట రాంబాబు తెలిపారు.జనరల్ సర్జరీ విభాగం నుండి డా.కోట రాంబాబు,స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స,ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు డా.యు హర్షిత జనరల్ మెడిసిన్ విభాగం నుండి డా. పి ఉమా శంకర్ వైద్యసేవలు అందించగా గర్భిణీ స్త్రీలు, వివిధ సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బీపీ మరియు షుగర్ వ్యాధిగ్రస్తులు దాదాపు 20 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవ వినియోగించుకున్నారు అని తెలిపారు అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ మరియు ఈసీజీ రక్త పరీక్షల్లో చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది అని తెలిపారు.ఈ సందర్భంగా కె.వి.ఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పటల్ నందు 24 గంటలు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యులు అందుబాటులో ఉంటున్నారని వైద్య సేవలు వినియోగించుకోవాలని వారు కోరారు.ఈ వైద్య శిబిరంలో శీలం వీర వెంకటరెడ్డి, వేల్పుల బుజ్జి,ఐలూరు ఉమామహేశ్వర్ రెడ్డి,కంభం శివకృష్ణ,విజయ్, రాజారావు,దేవా తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 26 ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 16:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ సిపిఐ కార్యాలయంలో,మహేశ్వరం%–%కందుకూరు మండలాల కౌన్సిల్ సభ్యుల సమావేశం నియోజకవర్గ కార్యదర్శి బి.దత్తు నాయక్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ:1925 డిసెంబరు 26న ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించబడిందని, పేదల కోసం,బడుగు%–%బలహీన వర్గాల కోసం,కార్మిక%–%కర్షకుల శ్రేయస్సు కోసం, సమసమాజ స్థాపన కోసం ఏర్పాటు చేసిన పార్టీ సిపిఐ అని గుర్తుచేశారు.అనేక త్యాగాలు,పోరాటాలు,భూ సంగ్రామాలతో నిండిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకే చెందిందని పేర్కొన్నారు.ఆ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 26వ తేదీన ఖమ్మం పట్టణంలో లక్షలాదిమంది పాల్గొనే భారీ బహిరంగ సభ జరుగనుందని, కార్మికులు,కర్షకులు,రైతులు,పార్టీ శ్రేయోభిలాషులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. దత్తు నాయక్ మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు సభకు పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గంలోని సరూర్నగర్, బాలాపూర్, కందుకూరు, మహేశ్వరం మండలాల్లో జీపు జాతాలు నిర్వహించి పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు నడుం బిగించాలన్నారు. గడపగడపకు ప్రచారం ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పల్నాటి యాదయ్య,మహేశ్వరం మండల కార్యదర్శి పి.దేవేందర్ గౌడ్,కందుకూరు మండల కార్యదర్శి కొమ్మగళ్ల రాజు,వైట్ క్లిప్ జనరల్ సెక్రెటరీ ఎన్. యాదగిరి,సాయి,రామచంద్రయ్య,రాములు, రమేష్,జోసెఫ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.బి. దత్తు నాయక్ సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్




# మావోయిస్టులు వామపక్ష పార్టీలు ఏకం కావాలి.




మన సాక్షి గొంతుక గోదావరిఖనిదేశంలో ప్రజా, కార్మికుల హక్కుల సాధన కోసం, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజా స్వామ్య బద్దంగా పోరాటాలు నిర్వహించేందుకు మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపెల్లి శ్రీనివాస రావు లు పేర్కొన్నారు. సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి 22 వరకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని జోడేఘాట్ నుంచి శభద్రాచలం వరకు జరిగే బస్ జాతా ఆదివారం గోదావరిఖని కి చేరుకున్న సందర్భంగా ముందుగా సిపిఐ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు బస్ జాతా కు గంగానగర్ వద్ద స్వాగతం పలుకుతూ అక్కడ నుంచి గోదావరిఖని మెయిన్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీగా వచ్చి బస్ జాతా లో ఉన్న నాయకులకు సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం చాడా వెంకట్ రెడ్డి, తక్కళ్ళపెల్లి శ్రీనివాస రావు లు మాట్లాడుతూ దేశంలో ఎర్ర జెండా నీడన పని చేస్తున్న మావోయిస్టులు, వామపక్ష పార్టీలు ఐక్యంగా లేక విడిగా ఉండి ఉద్యమాలు చేయడం వల్ల మతోన్మాద పార్టీ లు భోగాలు అనుభవిస్తూ ప్రజలను, కార్మికుల ను అనేక విధాలుగా నష్టం చేస్తున్నాయని, త్యాగాలు కమ్యూనిస్టులవి భోగాలు మతోన్మాదులవి అని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కన్నం లక్ష్మి నారాయణ, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, మహిళా సమాఖ్య నాయకురాలు మడికొండ ఓదెమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపూరి సూర్య, నాయకులు ఎల్ ప్రకాష్, కందుకూరి రాజారత్నం, తాళ్ళపెల్లి మల్లయ్య, మాటేటి శంకర్, ఆసాల రమ, తొడుపునూరి రమేశ్ కుమార్, వై.లెనిన్, ఎం.ఎ.గౌస్, ఆర్ లక్ష్మణ్, పడాల కనకరాజు, శేఖర్, కరీం, తిరుమల, ఏ.వి.ఎస్ ప్రకాశ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణ మరణం ప్రగతిశీల ఉద్యమాలకు తీరని లోటు



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.(సిపిఐ ఎం ఎల్)మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ (సిపిఐ ఎం ఎల్.) మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలోవిద్యా పరిరక్షణ కమిటీ నాయకులు, టిపి టిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది నారాయణ సార్ సంతాప సభ గోదావరిఖనిలో జరిగింది. ఈ సందర్భంగా నారాయణ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ప్రగతిశీల సమాజం కోసం కృషి చేసిన చింతనాపరులు నారాయణ గారు. భారత దేశంలో నేడు కొనసాగుతున్న ప్రమాద సమయంలో నారాయణ సార్ లాంటి ఉద్యమకారులు మరణించడం ప్రగతిశీల ఉద్యమాలకు తీరని లోటు. నారాయణ సార్ తన ఊపిరి ఉన్నంతవరకు విప్లవోద్యమాలకు, కార్మిక ఉద్యమాలకు, విద్యార్థి ఉద్యమాలకు బాసటగా నిలిచారు. ఎన్ని నిర్బంధాలు ఎంత ఒత్తిడి వచ్చినా తను నమ్మిన సిద్ధాంతం కోసం చివరిదాకా పోరాడాడు. ఆయన లేని లోటు ప్రతి పోరాటానికి తీరని లోటుగానే చెప్పవచ్చు. నారాయణ సార్ ఆశయాలను కొనసాగిస్తూ ఉద్యమాలను మరింతగా ఉధృతంగా కొనసాగించాల్సిన అవసరం ఉన్నది. ప్రగతిశీల శక్తులంతా నారాయణ సార్ బాటలో పోరాడాలని పిలుపు ఇచ్చారు ఈ సంతాప సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పెద్దపెల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి చంద్రయ్య, పుల్లూరి నాగభూషణం, నాయకులు గాజుల సారంగపాణి, ధర్మాజీ నరసయ్య, కలువల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు



## 47వ ఎస్ఎఫ్ఐ మహాసభలను జయప్రదం చేయండి

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఎస్ఎఫ్ఐ 47 మహాసభలను విజయవంతం చేయడానికి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పోనుకుల సుధాకర్ మాట్లాడుతూవిద్యారంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా మహాసభలు మొదటిసారిగా పాలేరు డివిజన్ ఖమ్మం రూరల్ మండలంలో జరుగుతున్నాయి.ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే విద్యార్థుల కాస్మోటిక్ మెస్ బిల్లులు చార్జీలు పెరిగాయని, విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నిరంతరం విద్యార్థుల పక్షాన ఉంటున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘానికి ప్రతి మౌలిక సదుపాయం వారికి అందేలా ఎస్ఎఫ్ఐ ఉద్యమాలు, నిరసనలు చేస్తూ ప్రభుత్వ దృష్టికి విద్యారంగ సమస్యలను తెలియజేస్తుంది.అర్ధ శతాబ్దానికి పైగా ఉద్యమ చరిత్ర కలిగిన ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా 47వ మహాసభలను జయప్రదం చేయాలని, ఈ మహాసభలకు ఉపాధ్యాయులు ఆర్థిక,హార్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారుఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ గోపీచంద్,మహేష్ పవన్ సైదులు రాము సాయి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## ప్రశ్నించే గొంతుకు -చిక్కిరి శ్రీకాంత్

జాతీయ పత్రిక దినోత్సవ శుభాకాంక్షలు

ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ

( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 16:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో.. ఎమ్మెస్ పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావు గళ్ళ బాబు మాదిగ, మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుక సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్.. పార్టీలకు అతీతంగా ప్రజలలో ఒక్కడిగా ప్రజల సమస్యల పట్ల మంచి అవగాహనతో నిజం బయట పెట్టడమే శ్రీకాంత్ లక్ష్యం అని అలాగే ఒక సాధారణ వ్యక్తిగా మొదలుకొని పూర్తిగా ఒక టీం గా ఏర్పడి జిల్లా స్థాయిలో జరుగుతున్న సమస్యల పట్ల ఇలాంటి సమస్యలున్న టీం వర్క్ తో కలిసిమెలిసి అందరినీ కలుపుకొని ప్రతి పార్టీలో మంచి గుర్తింపు పొందిన వ్యక్తిగా చిక్కిరి శ్రీకాంత్ కి ప్రత్యేకమైన భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు రావుగళ్ల బాబు మాదిగ తెలియజేశారు



## వడియారం చెరువులో మొసళ్ల కలకలం

చేగుంట: మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 16 మెదక్ జిల్లా చేగుంట మండలం వడి యారం చెరువులో మొసళ్లు సంచారిస్తు న్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షలతో వరదనీటితో పాటు రెండు మొసళ్లు చేరువు లో వచ్చి చేరాయి. ప్రతిరోజూ చెరువు మీదిగా వ్యవసాయ పనులకు వెళ్లేరైతులు భయాందోళన చెందుతున్నారు. ఉదయం, సాయంత్రం పొలాలకు వెళ్లేటప్పుడు ఆ రెండు మొసళ్లు కన్పిస్తున్నాయని గ్రామస్తు వెలు తెలిపారు. అటవీ శాఖ అధికారులు స్పందించి మొసళ్లను త్వరగా పట్టుకోవా లని గ్రామస్తులు కోరుతున్నారు.

# మేల్, ఫీమేల్ వరి వంగడాల పేరిట మోసం

**నకిలీ విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలపై పీడీ యాక్ట్ కింద కేసులునమోదు చేయాలి**

**రైతులకు ఎకరాకు రూ. 80 నష్ట పరిహారం కంపెనీ నుండి అందించాలి**



**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 16** చేగుంట (మెదక్): మెదక్ జిల్లాలోని అనేక ప్రాంతాల్లో నకిలీ విత్తనాలు సరఫరా చేస్తున్న కంపెనీలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని మానవ హక్కుల వేదిక డిమాండ్ చేసింది. ఆదివారం నాడు మన హక్కుల వేదిక నేతలు షేక్ అహ్మద్, దిలీప్, రోహిత్, సిరి బృందం చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలోని రైతులను కలిసింది. ఈ సందర్భంగా పంట పొలాలను పరిశీలించి రైతుల సమస్యలు నమోదు చేసుకుంది. విత్తన కంపెనీలు ఒక మాఫియాగా మారి రైతులను బాహాటంగా మోసం చేస్తున్న తీరు గర్హనీయమని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి షేక్ అహ్మద్ పేర్కొన్నారు. మేల్, ఫీమేల్ వంగడాలంటూ ఉచితంగా విత్తనాలు సరఫరా చేసి రైతులను కొన్ని కంపెనీలు మోసం చేస్తున్నాయన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ తంతు జరుగుతుందని, దీనిపై సమగ్రమైన విచారణ జరిపి మోసాలున్న అరికట్టాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు నిత్యం పర్యటిస్తున్న చోట ఇలాంటి ఘటనలు నమోదవుతుండడం ఆశ్చర్యకరమన్నారు. విత్తన కంపెనీలపై కేసులు నమోదు చేసి రైతులకు ఎకరాకు 80 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రుక్మాపూర్ గ్రామంలో 100 ఎకరాల పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పంటల కోసం చేసిన అప్పులు తాళలేక ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన నమోదు కావడం బాధాకరమన్నారు. ఈ ఘటనపై వ్యవసాయ శాఖ అధికారులు విచారణ జరిపినప్పటికి ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడం ఆందోళనకరమన్నారు. పోలీసులు సదర్ కంపెనీల ప్రతినిధులపై కేసులు నమోదు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మెగా వైద్య శిబిరం



**వెంకటాపురం నవంబర్ (16) మన సాక్షి గొంతుకు న్యూస్ ప్రతినిధి :** ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రం,లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మెగా వైద్య శిబిరం ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు డాక్టర్లు, విచ్చేసిన ప్రజలకు బిపి,షుగర్,ఈసీజీ ,వంటి పరీక్షలు చేసి వారి సంబంధించిన మందుల్ని ఉచితముగా అందజేశారు. ఈ ఉచిత శిబిరం ఏర్పాటు వలన పేద మరియు మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో వరంగల్ నుండి మరియు హనుమకొండ నుండి వచ్చిన అనుభవజ్ఞులైన డాక్టర్లు,కంటికి సంబంధించిన డాక్టర్లు, గ్యాస్ట్రో సమస్యలకు సంబంధించిన డాక్టర్లు, లివర్,కిడ్నీ,నరాల బలహీనతలు గుండెకు సంబంధించిన డాక్టర్లు, సంబంధించిన డాక్టర్లు విచ్చేసి పేద ప్రజలకు ఉచితముగా వైద్య పరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు.

# పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి...





**మన సాక్షి గొంతుక /తొర్రూరు నవంబర్ 16.**డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయకుంటే స్థానిక సంస్థల ఎన్నికలలో పేదల ఆగ్రహంతో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ఖాయమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బందు సాయిలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం తోరూర్ మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర మూడవరోజు రిలే దీక్షలను బందు సాయిలు పూలమాలవేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం మండల కార్యదర్శి ఎండి యాకూబ్ అధ్యక్షతన జరిగిన రిలే దీక్షలను ఉద్దేశించి సాయిలు మాట్లాడుతూ.. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి గంపగుత్తగా పేదలు ఓట్లు వేసి గెలిపించారని, పేదలు ఓట్లేస్తేనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఈసందర్భంగా గుర్తుకు చేశారు. అధికారం వచ్చిన తర్వాత ఓట్లేసినటువంటి పేదలను మర్చిపోవడం చాలా దుర్మార్గమని ఈ సందర్భంగా వారు అన్నారు. రాష్ట్రంలో మొన్న జరిగిన ఉప ఎన్నికల్లో కూడా పేదలు ఎర్రజెండా పార్టీలు మద్దతు తెలియజేస్తూనే గెలిచారని వీరందరి మద్దతు లేకుండా గెలవలేదని వారు అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పేదల ఆగ్రహానికి గురికాక తప్పదని, కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం పేదల ఉద్యమించాల్సిన అవసరం ఉంటుందని వారి సందర్భంగా గుర్తుకు చేశారు.తొర్రూర్ లో గత ప్రభుత్వంలో నిర్మాణం పూర్తయినటువంటి 280 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అర్హులైన పేదలకు ఇండ్లు పంచి తన చిద్దశుద్ధిని చాటుకోవాలని వారు సందర్భంగా సూచించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంబంధిత అధికారులు దీక్ష శిబిరం దగ్గరికి వచ్చి ఒక స్పష్టమైన హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పంపిణీ చేయకపోతే పేదలు తిరగబడే రోజులు వస్తాయని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమనబోయిన యాకయ్య, మండల కమిటీ సభ్యులు డోనక దర్గయ్య, శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఆమీర్, పంపాన శోభ, రెడ్డబోయిన అరుణ, వరలక్ష్మి, శ్రీలత, అమీనా, షమీనా, రాధా, వసంత, రేణుక, గద్దల మంజుల, లక్ష్మి, భాగ్య,, గౌసియా, కవిత, మంజుల, సౌజన్య, సంపూర్ణ ధర్మయ్య, కృష్ణ, నరేష్, రేవూరి శ్రీను, గడ్డల సాయిలు, మల్లయ్య, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రశ్నించే గొంతుక

**(మనసాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 16:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో.. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ప్రతి వార్త నిజాన్ని నిర్భయంగా చూపిస్తున్న టువంటి వ్యక్తి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ. ప్రజల సమస్యల పట్ల నిత్యం ప్రజల కోసం ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నప్పటికీ వాటిని వెలుగులోకి తెచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే దిశగా.. తన టీం ద్వారా సమస్యలు పరిష్కారం దిశగా ముందుకు సాగుతున్నటువంటి జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. మంచి వార్తలు రాసే ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య పేర్కొన్నారు



# నంచర్ల ఎస్సీ హాస్టల్‌లో

## ఆటపోటీలతో వనభోజన వేడుక

**మన సాక్షి గోంతుక న్యూస్ //మహమ్మదాబాద్ ప్రతినిధి:**మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామంలో ఉన్న బాలుర ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు వినోదభరితంగా, స్ఫూర్తిదాయకంగా ఉండేలా ఆదివారం ప్రత్యేక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. హాస్టల్‌కు సమీపంలో ఉన్న పోచమ్మ తల్లి వనం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థుల కోసం వివిధ క్రీడా ఆటపోటీలు ఏర్పాటు చేయగా, వారు తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు బహుమతులు కూడా అందజేశారు.హాస్టల్ వార్డెన్ అశోక్ ఆధ్వర్యంలో సిబ్బంది సమన్వయంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పల్లవి కళాశాల ప్రిన్సిపాల్ బి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల అభివృద్ధిలో ఇలాంటి కార్యక్రమాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.ఆటపోటీల అనంతరం విద్యార్థులు, సిబ్బంది కలిసి వనభోజనాన్ని ఆనందంగా ఆస్వాదించారు.కార్యక్రమంలో వార్డెన్ అశోక్, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**మన సాక్షి గొంతుక /తొర్రూర్ నవంబర్ 16.**తొర్రూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2007-08 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. 17 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత పాత మిత్రులందరూ ఒకేచోట కలుసుకోవడంతో ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణం నెలకొంది.?ఈ కార్యక్రమానికి తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి,వారి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా,తమ విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడటం చూసి గర్వంగా ఉందని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.?అనంతరం పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరిగా తమ పాఠశాల జీవితంలోని మధుర జ్ఞాపకాలను, అల్లరి చేష్టలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. తాము ఈనాడు ఉన్నత స్థాయిలో ఉండటానికి గురువుల బోధనలే కారణమని కొనియాడారు. చాలా కాలం తర్వాత కలుసుకున్న మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ ఆత్మీయ కలయిక జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుందని వారందరూ సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.



# యువ నేతల వివాహానికి హాజరైన మాజీ కేఎల్ఆర్,దీప భాస్కర్ రెడ్డి

**(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 16:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్లపడకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు మారగొని వెంకటేష్ గౌడ్ కుమారుడు సందీప్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు లంకపోతుల జగదీష్ గౌడ్ కుమారుడు నవీన్ గౌడ్ వివాహ శుభవేళలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ మరియు దీప భాస్కర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు,మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కోళ్లపడకల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహేశ్వరం



# అమ్మాపురం లో ఘనంగా పడిపూజ...

మన సాక్షి గొంతుక/ తొర్రూర్ నవంబర్ 16. తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో సీనియర్ రిపోర్టర్ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్ రజిత దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో తన నూతన గృహ ప్రవేశం సందర్భంగా సంకీర్తనలు పూజలు హెూమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించి గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో తులతూగాలని నూతన గృహంలో హెూమాలు పూజలు నిర్వహించి నూతన గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులకు గ్రామ ప్రజలకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల అభివద్ధి కోసం తన వంతు సహాయం చేయడం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో లో మాల ధారణ చేసిన అయ్యప్ప దీక్ష స్వాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బిర్లా ఐలయ్య కు ఘన స్వాగతం..

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య కి గణ స్వాగతం పలికిన బచ్చనపేట మండల యువజన నాయకుడుకళ్లెంరమేష్.ఆధ్వర్యంలో చిన్న రామన్ చెర్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనె ముంతల బాపు గౌడ్, డీలర్ మగలపెల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుడీకందుల యాదగిరి ,మడలొజు కృష్ణ మూర్తి, కంత్రి రవి ,కంత్రి భాగ్య, యవల్ల భాగ్య ,తెలంగాణ ఉద్యమ కళాకారిణి కళ్లెం శైలజ.



# ఘనంగా దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

మన సాక్షి గొంతుకబచ్చన్నపేట మండలం, చిన్నారాం చర్ల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య గారి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లేశం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కామ మల్లేశం, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, జనగామ మార్కెట్ మాజీ చైర్మన్ బాలే సిద్దలింగం, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు జూకాంటి కిష్టయ్య, శ్రీనివాస్ విగ్రహం దాత కెమిడి రాజు, ఒగ్గు బిర్ల కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒగ్గు రవి, కురుమ సంఘం నేత గోరిగె నరసింహులు, బిజెపి నాయకులు బెజాడి బీరప్ప, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జంగిటి విద్యనాథ్, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు బండి వీరస్వామి, చౌదరి పెల్లి రోశయ్య, కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు బాలే కురుమ సంఘం దేవరుప్పుల మండల అధ్యక్షులు మొటికే ఆంజనేయులు, మల్లేశం, మోటె మల్లేష్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీ బాపురెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మ కరుణాకర్ రెడ్డి, పోతుల రాములు యాదవ్,కోక్కలకొండ బాబు, కళ్లెం రమేష్ ,కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నరు.



# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం బొంగ్లూర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పక్కన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల మున్సిపాలిటీ బొంగ్లూర్ సమీపంలో ఔటర్ ఏక్సిట్ – 12 నుండి ఆదిబట్ల వెళ్లే సర్వీస్ రోడ్డు పక్కన ఒక వ్యక్తి మృతదేహం ఉన్నట్లు సమాచారం రావడంతో ఆదిభట్ల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు జరుపుతున్నారు. అలాగే క్లూస్ టీం వివరాలను సేకరిస్తోంది. ఈ ఘటనపై మహేశ్వరం అదనపు డీసీపి సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం ఏసీపి రాజు, అధిబట్ల సిఐ రవికుమార్, సిబ్బంది తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.



# బీర్ల ఐలయ్యతో బోడపాట్ల ఐలయ్య...

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ,చిన్న రామచర్ల గ్రామంలో దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో నక్క వాని గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడపాట్ల ఐలయ్య...



# అల్సమీ్మ ఫర్నిచర్ స్టోర్ ప్రారంభం...

మన సాక్షి గొంతుక/ తొర్రూర్ నవంబర్ 16.తొర్రూరు పట్టణ కేంద్రంలో కొత్తగా ప్రారంభమైన అల్సమీ్మ ఫర్నిచర్ స్టోర్ ప్రారంభం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు రిబ్బన్ కట్ చేసి స్టోర్‌ను ఘనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు మాట్లాడుతూ.. తొర్రూరు పట్టణం వ్యాపార రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. అల్సమీ్మ ఫర్నిచర్ స్టోర్ ఆ అభివృద్ధికి మరొక అడుగు. ఇక్కడి ప్రజలకు మంచి నాణ్యత గల ఫర్నిచర్ మరింత సులభంగా అందుబాటులోకి రావడం ఆనందకరం. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇలాంటి వ్యాపార సంస్థలు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. స్టోర్ విజయవంతంగా నడవాలని మనస్పూర్తిగా ఆశిస్తున్నాను అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో...

## గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు సంబరాలు...

### పాల్గొన్న కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న






మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కేసిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ వేడుకల్లో మాజీ మున్సిపల్ కౌన్సిలర్, మల్లవరం అరవింద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, జింగిటి విద్యనాథ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో ఇల్లు పూర్తిచేసుకుని, గృహ ప్రవేశం వేడుకలకు పాల్గొనందున సంతోషంగా ఉందని అన్నారు. గ్రామస్థాయిలో నిరుపేదల ఇంటి కల నెరవేరిందని, గత 10 సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా రాక ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పేద ప్రజలు సంతోషంగా ఉన్నారని, రానున్న రోజుల్లో పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్,బచన్నపేట మండల ఉపాధ్యక్షులు బాల్నే రాజేష్, సిద్ధులగుట్ట మాజీ చైర్మన్ గాలి కృష్ణ, సిద్ధులగుట్ట డైరెక్టర్ ఇమ్మడి తిరుపతి రెడ్డి, కేసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బాల్నే రమేష్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి దర్శన్ రెడ్డి, తుడం చంద్రయ్య, ఇమ్మడి మహేందర్ రెడ్డి, దామెర బాల్ నర్సయ్య, వద్దుల మల్లయ్య, బాల్నే శంకరయ్య, అజయ్, రాజమౌళి, దాత్రపు నరేష్,కోక్కలకొండ బాబు, ఇరుగు ప్రకాష్, కర్రీ నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ లో రజకులను చేర్చాలి

## జిల్లా ఉపాధ్యక్షులుగా పెనిమిల్లి వెంకటేష్ నియామకం




**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం** 78 సం.ల స్వతంత్ర భారత దేశంలో రజకుల బతుకులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఆధునిక కంప్యూటర్ యుగంలో కూడా విద్యా రంగంలో , ఉద్యోగ , ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో వెనుకబడే ఉండటం చాలా బాధాకరమని మిన్నలపురం జలంధర్ ఆవేదనను వ్యక్తం చేశారు. జనగామ జిల్లా బచ్చన్నపేట్ మండలం రజక భవనంలో 16-11-2025 ఆదివారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిన్నలపురం జలంధర్ , బచ్చన్నపేట్ రజక సంఘం కులం పెద్ద మనిషి దేవరకొండ వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న, కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్, మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసర్ల యాకలక్ష్మి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఉల్లెంగుల రాములు,జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే దోబిలకు భిన్న రిజర్వేషన్లు ఉండటం దేనికి సంకేతమే పాలక ప్రతిపక్ష నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్ రాష్ట్రంలో రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నందున ముగ్గురు రజక నాయకులు ఎమ్మెల్యేలుగా గెలుపొందడం అందుకు నిదర్శనమని వారన్నారు.78 సం.లుగా బీసీలో రజక కులస్తులు ఉండటం చేత ఎలాంటి సంక్షేమ పథకాలకు నోచుకోక పోవడమే కాక విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందలేదు కనీసం ఇప్పుడైనా ఎంపీలు ఎమ్మెల్యేలు లోక్ సభలో అసెంబ్లీలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించే విధంగా చూడాలని కోరారు.బచ్చన్నపేట్ నివాసి జనగామ జిల్లా ఉపాధ్యక్షులుగా పెనిమిల్లి వెంకటేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ నియామక పత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు వారికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి,జిల్లా కార్యదర్శి ఉల్లెంగుల రాజు, జిల్లా ముఖ్యసలహదారులు మడెల్పాటి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం పాపయ్య, దేవరకొండ మల్లేష్,దేవరకొండ రమేష్,పెలివెల్లి భారత్,రాజు,పి.శ్రీను ,పి.బాను,కాసర్ల రాజు,దేగెరి బాల్ రాములు, పి.శ్రీనివాస్,పోచంపల్లి చంద్రం,డి.మహేష్,డి.కనకయ్య ,సాతెల్లి ప్రశాంత్, పోచంపల్లి నాగరాజు ,పి.శ్రీనివాస్, పి.నర్సయ్య,డి.క్రాంతి ,కాసర్ల రాములుపి.చంద్రం ,బి.వెంకటేష్ , పి.భానుచందర్,పి.కర్ణాకర్,డి.మల్లేష్,డి.శ్రను ,కోలిపాకశ్రీకాంత్,కె.శ్రీనివాస్ ,పి.బాల్నర్సి ,పి.చందు ,డి.బిక్షపతి ,కె.సాయి తదితరులు పాల్గొన్నారు.

# తపస్ కాంప్లెక్స్ కన్వీనర్ కో కన్వీనర్ల ఎన్నిక



**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 16**

మెదక్ జిల్లా చేగుంట మండలంలోని చేగుంట కాంప్లెక్స్ తపస్ కన్వీనర్ గా కొండ చరణ్ (ఎంపీపీఎస్ చేగుంట బాయ్స్ స్కూల్), కో కన్వీనర్ గా కే.విజయలత (ఎంపీపీఎస్ చేగుంట గర్ల్స్ స్కూల్) బోనాల కాంప్లెక్స్ కన్వీనర్ గా శ్రీనివాస్ (ఎంపీపీఎస్ రుక్మాపూర్), కో కన్వీనర్ గా స్వరూప రాణి, (ఎంపీపీ ఎస్ కిష్టాపూర్) మక్కరాజ్ పేట్ కాంప్లెక్స్ కన్వీనర్ గా సంగీత (ఎంపీపీఎస్ కసాన్ పల్లి), కో కన్వీనర్ గా ఎం నరేష్ (ఎంపీపీఎస్ చందాయి పేట్), ఎన్నికైనట్టు తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం చల్లా లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, జిల్లా బాధ్యులు మల్లారెడ్డి, బాలిశెట్టి రేఖ, దేశపతి కృష్ణమూర్తి, ప్రభాకర్, పట్లూరి యాదగిరి, తిరుపతి, సుమతి, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అమరేశ్వరి, మండల బాధ్యులు రాధా ,సరస్వతి, ఎం శ్రీనివాస్, భూపాల్, నరసింహారెడ్డి, బంగారయ్య, వీణ, మంజులత,సంధ్యారాణి, ఉమాదేవి, వనిత, శ్రీలత,తదితరులు పాల్గొన్నారు



# నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామ దేవాలయానికి గడప పూజ

**సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో శ్రీరామ దేవాలయం నిర్మాణానికి ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పూజలు నిర్వహించారు. దేవాలయంలోని స్వామి వారి విగ్రహానికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత వేద పండితులు మంత్రం శరణుల మధ్య దేవాలయ గడప నిలబెట్టి కార్యక్రమానికి దేవాలయ కమిటీ సభ్యులతోపాటు గ్రామ పెద్దలు, యువకులు పూజలో పాల్గొని గడప నిలబెట్టడం జరిగింది. అనంతరం గ్రామ పెద్దలు, యువకులు కలిసి మందిరంలో రామభక్త పాటలతో పూర్తి చేయడం జరిగింది. గ్రామస్తులు పూజల పాల్గొనమే కాకుండా కొంతమంది గుడి విరాళాలు ఇచ్చి గుడి నిర్మాణానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోరెడ్డి నరసింహారెడ్డి, బూడిద రామ్ రెడ్డి, పోరెడ్డి అర్జున్ రెడ్డి, దండెం శ్రీశైలం,ఎన్ యాది రెడ్డి, ఎన్ను ప్రభాకర్ రెడ్డి, నరాల రవీందర్, పోరెడ్డి సురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు నరాల వెంకటేష్, బోసుపల్లి చంద్రశేఖర్, శ్రీరామ్ యాదవ్, బూడిద బీమ్ రెడ్డి, మడుపు శ్రీశైలం, బుట్టి మహేందర్, పోరేడి వెంకట్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నర్కుడి శ్రీను, మడుపు మునిందర్, కొంగర జంగయ్య, బత్తుల వెంకటేష్, ఓరుగంటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సేవకు ప్రతి రూపం సహాయానికి నిలువెత్తు నిదర్శనం



**మన సాక్షి గొంతుక గోదావరిఖని**కోట కుమార్ జన్మదినం సందర్భంగా ఖనిలో పలు సేవకార్యక్రమాలులి కెకె కపిటల్స్ గోల్డ్ %డ% డైమండ్స్ మరియు అక్షర గ్రూప్స్ ఆధినేత, ఛైర్మెన్ కోట కుమార్ జన్మదినం సందర్భంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్వర్యంలో పలు సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందని నిర్వహకులు తెలిపారు ఖనిలోని ప్రధాన కూడల్లలో సేదతిరుతున్న సుమారు 40మందికి పైగా అన్నర్థులకు అన్నదానం చేయడం జరిగిందిని, అదే విధంగా నిరూపేద కుటుంబాలకు 25కేజీల రైస్ బాగ్స్ పంపిణి చేయడం జరిగిందని, అదే విధంగా రామగుండం తబితా ఆశ్రమంలో ఆశ్రమ పిల్లలు ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం పిల్లలతో కెక్ కట్ చేసిన అనంతరం వారికి కావాల్సిన నిత్యవసర సరుకులు మరియు క్వింటల్ బియ్యం అందజజేయడం జరిగిందని, అలాగే చలి కాలం సందర్భంగా పిల్లలందరికి సుమారు 50రగ్గులు అందించడం జరిగిందన్నారు. తదనంతరం పిల్లలకు రుచికరమైన భోజనాలు అందించిడం జరిగింది ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులు మద్దెల దినేష్, మారుపల్లి నవీన్ కుమార్, ప్రసాద్, నరేంద్ర, ఎం.ఏ. గౌస్ తో పాటు ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్ విమల గార్లు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడి పూజ ఘన వైభవం!



**షాద్‌నగర్ :మన సాక్షి గొంతుక**మియాపూర్ హెచ్ఎంటీ కాలనీలో అయ్యప్ప స్వామివారి మహా పడి పూజను బ్రహ్మశ్రీ శ్రీకాంత్ నంబూద్రి గురుస్వామి, హేమంత్ గురుస్వామి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామి సన్నిధిలో శోభాయమానంగా సాగిన ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రముఖ నాయకుడు, ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెప ప్రభు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా ప్రభు ముదిరాజ్ గురుస్వామి మాట్లాడుతూ, "అయ్యప్ప స్వామి భక్తికి, సేవా గుర్తింపులకు ఎల్లలు లేవు. భక్తులంతా ప్రేమ, సమానత్వం, నీతి మార్గంలో నడవాలని స్వామివారు ప్రతి ఏడాది ఈ పడి పూజల ద్వారా సందేశం ఇస్తారు. ఇలాంటి పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉదయ్ రాజ్, శ్రీను నాయక్ సహా అనేక మంది భక్తులు పాల్గొని స్వామి దర్శనం చేసుకున్నారు.



# బొడ్రాయి దేవత వార్షికోత్సవంలో పాల్గొన్న ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేష్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ముకునూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ గ్రామ నాభిశిల మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ కృపేష్ ముఖ్యఅతిథిగా హాజరై దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ధార్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ చైర్మన్ శేఖర్, ముకునూరు గ్రామ మాజీ సర్పంచ్ జ్యోతి రాజు , మండల యూత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సన్నాయిల ప్రేమ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోరెంకల శ్రీనివాస్, మహేందర్, సతీష్, ముకునూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళ హక్కులను కాలరాస్తున్న పాలకులు

**తిరుమలయపాలెం 16 నవంబర్ //మన సాక్షి గొంతుక న్యూస్//** ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఖమ్మం జిల్లా రాజకీయ తరగతులు తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు అనూష గార్డెన్ లో కేశవపురం లో జరిగాయి సంఘం బిగి పిడికిలి జెండాను జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మి ఆవిష్కరించారు అనంతరం ఉద్యమంలో మరణించిన మహిళ అమరవీరులకు సంతాపాన్ని తెలియజేస్తూ సంతాప తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి వైద్యానికి ప్రవేశపెట్టుతూ క్లాసులు జరిగాయి ఈ క్లాసులను ఉద్దేశించి సంఘము రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అనసూయ పాల్గొని మాట్లాడారు జాతీయోద్యమంలో మహిళా హక్కుల గురించి, మహిళలలు ఎదురుకుంటున్న సమస్యలు, పాలకుల వ్యతిరేకం విదనాలు, గురించి మాట్లాడినారు.ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరకాల లక్ష్మక్క వై. జానకి జిల్లా నాయకులు బింగి సుధా, కల్పనా, కవిత, రేవతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు



# జూబ్లీహిల్స్ లో గెలిచిన నవీన్ అన్నను కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పగడాల సైదన్న

**మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం**

నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండల ప్రజా ప్రతినిధి మాజీ ఐ యన్ టీ సి యూ అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి పగడాల సైదన్న జూబ్లీహిల్స్ లో గెలిచిన అభ్యర్థి అయినటువంటి నవీన్ యాదవ్ని మర్యాదపూర్వకంగా కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశాడు నాగార్జునసాగర్ శాసనసభ్యులు ఐనటువంటి జైవీర్ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ నుంచి బయలుదేరినటువంటి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉప ఎన్నికల్లో ఎంతో శ్రమించి ఎంతో కష్టపడి ఇంటింటికి గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి పథకాలను వివరిస్తూ అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో రకాలైనటువంటి పథకాలు ఫ్రీబసు ఉచిత కరెంటు అదేవిధంగా ఇచ్చిన హామీలను తూచా తప్పక పాటిస్తుంది